క్లుప్తంగా

విద్యార్థులకు సన్మానం



సన్మానిస్తున్న సభ్యులు

రామడుగు: ఇంటర్ మొదటి సంవత్సరంలో వెదిర గ్రామానికి చెందిన కోరుకండ్ల పల్లవి(468), కోరుకండ్ల ప్రణీత(463), పదోతరగతి ఫలితాల్లో రాల్లబండి అక్షిత్‌రెడ్డి(572) ఉత్తమ మార్కులు సాధించగా.. వెదిర గ్రామానికి చెందిన శ్రీవినాయక రెడ్డి సంఘం సన్మానించింది. మాజీ ఎంపీపీ వంచ సుదర్శన్‌రెడ్డి, శ్రీవినాయక రెడ్డి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంచ రాజిరెడ్డి, రాల్లబండి సంతోష్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడు రాల్లబండి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి కోతి శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వంగళ తిరుపతిరెడ్డి, కట్కూరి ప్రభాకర్‌రెడ్డి, వెదిర గ్రామ రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి వంగళ భూంరెడ్డి, సంఘం నాయకులు వంచ రవీందర్‌రెడ్డి, రాల్లబండి బాపురెడ్డి, ద్యావ నవీన్‌రెడ్డి, కోరుకండ్ల లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

వీణవంక: హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీఏసీఎస్ డైరెక్టర్ కట్కూరి మధుసుదన్‌రెడ్డి అన్నారు. ఘన్ముక్కుల గ్రామంలో మాట్లాడారు. రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయకుండా కాలయాపన చేయడం తగదని, ఎంతోమంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులున్నారు.

మండల కేంద్రంలోనే నిర్మించాలి



ప్రజావాణిలో దరఖాస్తు అందజేస్తున్న గూడూరి సురేశ్

గన్నేరువరం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గన్నేరువరంలోనే నిర్మించాలని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్, జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేసినట్లు వివేకానంద యూత్ అధ్యక్షుడు గూడూరి సురేశ్ తెలిపారు. జనావాసం లేని గుట్టల వద్ద నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేశారన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రానికి దూరంగా ఉండి ప్రజలకు అందుబాటులో లేకుండా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు.

దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలి

చొప్పదండి: దేశభక్తి, సామాజిక సమరత, సాంస్కృతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలని ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు కోరారు. చొప్పదండిలో మూడు రోజులపాటు జరిగిన ఆర్ఎస్ఎస్ రామడుగు, కొత్తపల్లి ఖండ్‌ల ప్రారంభిక్ శిక్ష వర్గ విజయవంతంగా ముగిసింది. ముగింపు సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. సంఘ్ కార్యక్రమాల ప్రాముఖ్యం గుర్తించాలని కోరారు. దేశభక్తి, శీలవంతమైన వ్యక్తిత్వ నిర్మాణంలో శిక్షా వర్గ పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్, జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, దీకొండ అన్వేశ్, ప్రవీణ్, చేపూరి సత్యనారాయణ, ఓరుగంటి విష్ణువర్ధన్, గుండేటి శివశంకర్, జగన్నాథం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిగురుమామిడి: రామంచ మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న పల్లపు నర్సయ్య ఇసుక ట్రాక్టర్‌ను చిన్నముల్కనూర్ వద్ద సోమవారం పట్టుకున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై జగదీశ్ తెలిపారు. కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

జడ్జి మృతిపై సంతాపం

జమ్మికుంట: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శిని మృతి పట్ల జనతాదళ్(సెక్యులర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి సోమవారం సంతాపం తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో సుదీర్ఘ కాలంపాటు జడ్జిగా సేవలందించారని కొనియాడారు.

దేశ రక్షణ నిధికి విరాళం

కరీంనగర్‌కల్చరల్: పహల్గాం ఉగ్ర దాడిపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. నగరంలోని సిక్కు కమ్యూనిటీ దేశభక్తిని చాటుతూ ముందుకొచ్చింది. మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ ఆధ్వర్యంలో సిక్కు కమ్యూనిటీ ప్రతినిధులు దేశ రక్షణ కోసం కలెక్టర్‌కు రూ.13వేల విలువైన చెక్కును అందజేశారు. రవీందర్‌సింగ్ మాట్లాడుతూ.. ఓట్ల కోసం నోట్లు ఖర్చు పెట్టడం కాదు.. దేశం కోసం ఖర్చు చేయడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. మేధావులు, వైద్యులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు తమ ఒక్కరోజు వేతనాన్ని దేశ రక్షణ నిధికి విరాళంగా ఇవ్వాలని కోరారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా సహాయపడాలని పిలుపునిచ్చారు.

అకాల వర్షం.. రైతు ఆగం



నేలరాలిన మామిడి కాయలు



మామిడి కాయలను చూపుతున్న రైతులు

మానకొండూర్/మానకొండూర్ రూరల్: మండలంలో ఆదివారం రాత్రి గాలి, వాన బీభత్సం సృష్టించింది. అన్నారం, గంగిపల్లి, ఈదులగట్టెపల్లి, ముంజంపల్లి, జగ్గయ్యపల్లి, లింగాపూర్, లక్ష్మీపూర్, వేగురుపల్లి, పచ్చునూర్, ఊటూరు గ్రామాల్లోని మామిడి తోటల్లో కాయలు నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రూ.లక్షల పెట్టుబడులు పెట్టామని, కోతుల నుంచి కూడా కాపాడుకున్నామని, తీరా సమయానికి గాలి, వాన దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగ్గయ్యపల్లికు చెందిన వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి తోటల్లో 10 ఎకరాల్లోని కాయలు నేలమట్టమయ్యాయి.

తడిసిన ధాన్యం

శంకరపట్నం: మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయ్యింది. కేశవపట్నం మార్కెట్‌లో ఆరబోసిన ధాన్యం వర్షానికి తడిసిపోగా.. కొంతమేర కొట్టుకుపోయింది. మొలంగూర్ గ్రామానికి చెందిన కాలేసి సంపత్ ఇంటి పైకప్పు రేకులు కొట్టుకుపోయాయి.



కేశవపట్నం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

రైతుల వివరాలు అధికారులకు పంపిస్తా

చిగురుమామిడి: మండలంలోని ఆయా గ్రామాల్లో ఈదురు గాలులు, అకాల వర్షం బీభత్సానికి నేలరాలిన మామిడి కాయలు, తోటలను హుజూరాబాద్ డివిజన్ హార్టికల్చర్ అధికారిణి మంజువాణి పరిశీలించారు. లంబాడిపల్లి, ముదిమాణిక్యం, ఇందుర్తి, గునుకలపల్లి, బొమ్మనపల్లి, రేకొండ, నవాబుపేట్, సుందరగిరి గ్రామాల్లో తోటలకు నష్టం వాటిల్లినట్లు రైతులు దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. నష్టపోయిన రైతుల జాబితాను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తానన్నారు.



ముదిమాణిక్యంలో మామిడి కాయలను పరిశీలిస్తున్న మంజువాణి



ముదిమాణిక్యంలో మామిడి కాయలను పరిశీలిస్తున్న నాయకులు

ప్రభుత్వం ఆదుకోవాలి

చిగురుమామిడి: అకాల వర్షాలు, ఈదురు గాలులకు నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజయ్య, జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి కోరారు. సోమవారం నాయకులతో కలిసి ముదిమాణిక్యం, గునుకులపల్లె, గాగిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. నేలరాలిన మామిడి కాయలు, దెబ్బతిన్న ఇళ్లు, లేచిపోయిన రేకుల షెడ్లను పరిశీలించారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, మాజీ సర్పంచులు జక్కుల రవి, సన్నీల్ల వెంకటేశం, నాయకులు అన్నాడి మల్లికార్జున్‌రెడ్డి, నర్సింహారెడ్డి, బోయిని రమేశ్, కల్వల సంపత్‌రెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, రైతులున్నారు.

ఉపాధిహామీ పనులు పరిశీలన



పనులు పరిశీలిస్తున్న జేఈ అంజయ్య

శంకరపట్నం: కేశవపట్నం శివారులో సోమవారం ఉపాధిహామీ పనులను జేఈ అంజయ్య పరిశీలించారు. కేశవపట్నంలో చెరవు పూడిక తవ్వకాల పనులు జరుగుతుండగా.. కూలీలతో మాట్లాడారు. కూలి గిట్టుబాటుపై జేఈకి కూలీలు వివరించారు. ఎండలు తీవ్రం కావడంతో ఉదయం పనులు చేయాలని కూలీలకు సూచించారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు



గన్నేరువరం: మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన జె.నరేందర్‌ను సోమవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. డీసీసీ కార్యదర్శి బొడ్డు సునీల్, కేడీసీసీబీ డైరెక్టర్ అలువాల కోటి, మాజీ ప్రజాప్రతినిధులు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలనకు ముందడుగు వేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

చిగురుమామిడి: మండలంలోని గ్రామాల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరు ముందడుగు వేయాలని, బానిసైన యువత తమ జీవితాలను కోల్పోతున్నారని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం చిగురుమామిడిలోని రైతు వేదికలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కొన్ని రోజులుగా సైదాపూర్, భీమదేవరపల్లి మండలాల్లో జేఏసీ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ఉద్యమం నిర్వహిస్తున్నారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ ద్యాగల సారయ్య, మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, సీపీఐ, బీఆర్ఎస్ నాయకులు నాగెల్లి లక్ష్మారెడ్డి, గూడెం లక్ష్మి, మామిడి అంజయ్య, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, ఏపీఎం సంపత్, సీసీలు సత్యనారాయణ, వెంకటమల్లు, వెంకటేశ్వర్లు, మండల సమాఖ్య నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



హుజూరాబాద్: టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను హుజూరాబాద్ ప్రాంత కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. టీపీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి, సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు గూడూరు స్వామిరెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరెళ్ల మహేందర్‌గౌడ్, గడ్డం దీక్షిత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాతృ వందనం

కరీంనగర్‌టౌన్: వేసవి సెలవుల్లో భాగంగా నగరంలోని ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో సోమవారం మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో బాల సంస్కార కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలకు తల్లిదండ్రుల విశిష్టతను తెలియజేస్తూ ప్రథమ దైవం తల్లిదండ్రులేనని, వారిని పూజించే మాతృ వందనం కార్యక్రమం చేపట్టారు. పిల్లలకు యోగా, ధ్యానం, భజన, దేశభక్తి, పాటలు, వేదగణితంతోపాటు ఆకట్టుకునే ఒక కథ అంశంతో స్ఫూర్తినిచ్చే విషయాలను నిర్వాహకులు మధుసూదన్‌రావు వివరించారు. తరిగిపోతున్న కుటుంబవిలువలు పెంపు ఆవశ్యకత, భారత కుటుంబ వ్యవస్థ, మన ధర్మం, పద్ధతులపై ప్రధాన వక్తగా హాజరైన సుధాకర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి అధ్యక్షుడు నిరంజన్‌చారి, నగర కార్యవాహ చామా మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రారంభం

హుజూరాబాద్: రైతులకు ఆధార్ కార్డు తరహాలోనే రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమం సోమవారం వెంకట్రావ్‌పల్లి గ్రామంలో ప్రారంభమైంది. ఏఈవో మాట్లాడుతూ.. వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య(యునిక్ ఐడీ) ఆధార్ కార్డు తరహాలో అందిస్తుందన్నారు.



కార్డుల నమోదు ప్రారంభిస్తున్న ఏఈవో

మానకొండూర్: ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ మొదలైందని(అగ్రిస్టాక్స్), రైతుల పేర్లను రిజిస్ట్రీలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ పథకాలు పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రీలో పేర్ల నమోదు తప్పనిసరన్నారు. జూన్ 6 లోపు నమోదు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ లబ్ధిదారులను గుర్తించి పథకాలను వర్తింపజేసేందుకు కొత్తగా ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. పీఎం కిసాన్, ఇతర వ్యవసాయాధారిత పథకాలు వర్తింపజేయనున్నట్లు చెప్పారు.

చొప్పదండి: ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ మొదలైందని, రైతులంతా తమ పేర్లను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వంశీకృష్ణ కోరారు. భూమి ఉన్న ప్రతీ రైతు పట్టాదారు పాసు పుస్తకం లేదా 1బీ, ఆధార్ కార్డు, ఆధార్ లింకు చేసిన మొబైల్‌తో గ్రామాల్లో షెడ్యూల్‌వారీగా జూన్ 6 లోపు నమోదు చేసుకోవాలన్నారు.

ప్రవేశ పరీక్ష

కరీంనగర్: హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్రొగ్రెసివ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రగతి విద్యానికేతన్‌లో ప్రవేశాలకు ముకరాంపుర బాలికల హైస్కూల్‌లో యూటీఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రవేశ పరీక్ష నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అనాథ, నిరుపేద కుటుంబాల్లో ప్రతిభావంతులైన పిల్లలకు అధునాతన ప్రమాణాలతో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు పూర్తి ఉచిత రెసిడెన్షియల్ విద్య అందిస్తోందన్నారు. పరీక్ష నిర్వహణలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్, ప్రధాన కార్యదర్శి జావేద్, జగిత్యాల జిల్లా కోశాధికారి శ్రీనివాస్, ట్రస్ట్ విద్యార్థి రాకేశ్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులు సీజ్

కరీంనగర్ కార్పొరేషన్: నగరంలోని టవర్‌సర్కిల్ ప్రాంతంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తున్న దుకాణాలపై నగరపాలక సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం సోమవారం దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో వంద కిలోలకు పైగా ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేయడంతోపాటు విక్రయిస్తున్న ఆరు దుకాణాలకు రూ.24 వేలు జరిమానా విధించారు. 50 మైక్రాన్స్ కంటే తక్కువ ప్రతి ప్లాస్టిక్ వస్తువు విషపూరితమైనదని, అలాంటి ప్లాస్టిక్‌ను విక్రయించే షాప్‌లకు చర్యలు తప్పవని పర్యావరణ ఇంజినీర్ స్వామి హెచ్చరించారు.

భూభారతితో శాశ్వత పరిష్కారం

సైదాపూర్: తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టంతో రైతుల భూమి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 2 నుంచి అమలు చేయనున్న భూభారతి చట్టం మొదటగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో కరీంనగర్ జిల్లాలో సైదాపూర్ మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం ఆకునూర్, గొడిశాల గ్రామాల్లో రెవెన్యూ అధికారుల టీంలు గ్రామసభలు నిర్వహించారు. గ్రామాల్లో భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం రైతుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఆకునూర్‌లో 198 దరఖాస్తులు, గొడిశాలలో 72 మొత్తం 270 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ గుర్రం శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆకునూర్‌లో దరఖాస్తు తీసుకుంటున్న అధికారులు

ప్రాచీన కళలను ప్రోత్సహించాలి

గన్నేరువరం: ప్రాచీన కళలను ప్రతీ ఒక్కరు ప్రోత్సహించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి బొడ్డు సునీల్ అన్నారు. గునుకులకొండాపూర్ గ్రామంలో నల్ల పోచమ్మ నాటక ప్రదర్శనకు ప్రోత్సాహకంగా శ్రీనాథ్‌రెడ్డి రూ.5వేలు, సునీల్ రూ.2వేల నగదును సోమవారం అందజేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు న్యాలపట్ల కనకయ్య, వోడ్నాల నర్సయ్య, నల్ల చంద్రారెడ్డి, మాజీ సర్పంచులు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేశం, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు లింగంపల్లి హరి, గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, సముద్రాల జాని, నల్ల పోచమ్మ కమిటీ అధ్యక్షుడు జాగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి న్యాలపట్ల శంకర్‌గౌడ్, ముఖ్య సలహాదారుడు కొర్వి కొమురయ్య, గొల్లపల్లి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు నగదు అందజేస్తున్న శ్రీనాథ్‌రెడ్డి, సునీల్

జాగ్రత్తలు పాటించాలి

జమ్మికుంట: వేసవిలో ఎండల తీవ్రత వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని, ఉపాధి, వ్యవసాయ కూలీలు వడదెబ్బ రాకుండా జాగ్రత్తలు పాటించాలని హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి సూచించారు. సోమవారం వావిలాల గ్రామంలోని పెద్ద చెరువు వద్ద పని చేస్తున్న ఉపాధి కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. రోజు పనులకు వెళ్లే వారు ఉదయం 10 గంటల వరకు పనులు ముగించుకోవాలన్నారు. ఎండ తీవ్రతను తట్టుకునేందుకు రోజు 15 గ్లాసుల నీరు తాగాలని, తెల్లని దుస్తులు ధరించాలని సూచించారు. ఉపాధి కూలీలు మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఏఎన్ఎం రమ, ఆశ కార్యకర్త రమ, ఫీల్డ్ అసిస్టెంట్ కిషన్, కూలీలు పాల్గొన్నారు.



కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న మోహన్‌రెడ్డి, సిబ్బంది

ఓటీపీతో జాగ్రత్త

గంగాధర: మండల కేంద్రంలో ఇన్‌చార్జి ఎస్ఐ స్వాతి ఆధ్వర్యంలో పోలీస్ విత్ బ్యాంక్ అనే అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులు, బ్యాంక్ ఖాతాదారులకు పంట చేతికొచ్చే సమయంలో ఓటీపీ చెప్తే మీ ఖాతాలో పంట డబ్బులు వేస్తామని చెప్పి సైబర్ నేరగాళ్లు ఓటీపీల పేరుతో ఖాతా డబ్బులు మాయం చేస్తారని వివరించారు. బ్యాంక్ మేనేజర్ వంశీధర్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వ పథకం రాజీవ్ యువ వికాసం గురించి సిబిల్ స్కోర్ ఎంక్వైరీ అని సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి ఓటీపీ అడిగితే చెప్పొద్దని అన్నారు. బ్యాంక్ సిబ్బంది అనూష, దీపిక మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఖాతాదారులకు పోలీస్ సిబ్బంది సూచించారు.



మాట్లాడుతున్న ఎస్ఐ స్వాతి

డీసెట్-2025 నోటిఫికేషన్ విడుదల

తిమ్మాపూర్: ప్రభుత్వ జిల్లా విద్యాశిక్షణ సంస్థలు, ప్రైవేట్ కళాశాలల్లో 2025-26 విద్యాసంవత్సరంలో రెండేళ్ల డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో మొదటి సంవత్సరంలో చేరేందుకు నిర్వహించే డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(డీఈఈ సెట్-2025) నోటిఫికేషన్ విడుదలైందని కరీంనగర్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్య తెలిపారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఇంటర్‌లో అభ్యర్థులు కనీసం 50 శాతం మార్కులు కల్గి ఉండాలని, షెడ్యూల్డ్ తెగల, షెడ్యూల్డ్ కులాల, దివ్యాంగ అభ్యర్థులు కనీసం 45 శాతం కల్గి ఉండాలన్నారు. సెప్టెంబర్ 1, 2025 నాటికి అభ్యర్థుల వయస్సు 17 సంవత్సరాలుండాలని, గరిష్ట వయోపరిమితి లేదని, ఈనెల 12 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని అన్నారు. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష ఈనెల 25న ఉంటుందని పేర్కొన్నారు. డీఈఐఈడీ కోర్సు తెలుగు, ఉర్దూ, ఆంగ్ల మాధ్యమాల్లో ఉంటుందన్నారు. మిగతా ఆంగ్ల మాధ్యమంలో మాత్రమే ఉంటుందని వివరించారు.

కార్మికులకు బీమా అభినందనీయం

కరీంనగర్‌రూరల్: గ్రామ పంచాయతీ కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం అభినందనీయమని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. జిల్లాలో మొదటిసారిగా చామనపల్లి పంచాయతీ కార్మికులకు ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి మహేందర్‌రావులు పోస్టల్ బీమా చేయించారు. సోమవారం కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పంచాయతీ కార్మికులకు బీమా బాండ్లను అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. పంచాయతీ సిబ్బందికి బీమా సౌకర్యం కల్పించిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి కిషన్‌స్వామి, ఎస్‌బీఎం రమేశ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



బాండ్లు అందజేస్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

ఆశ వర్కర్ల సమ్మె నోటీస్

కరీంనగర్‌టౌన్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నేపథ్యంలో ఈనెల 20న ఆశ వర్కర్స్ భాగస్వాములు అవుతామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఖాదర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత మాట్లాడుతూ, 20 ఏళ్లుగా వెట్టిచాకిరీ చేస్తున్నామని వాపోయారు. ఆశ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినా గుర్తించలేదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సార్వత్రిక సమ్మె జరుగుతుందన్నారు. జిల్లాలోని ఆశ కార్యకర్తలందరం సమ్మెలో భాగస్వాములై విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు శారద, నాయకులు రాజమణి, రజిత, లత, లక్ష్మి, సుజాత, సరిత, రోజా, సరోజన, భారతి తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీస్ ఇస్తున్న ఆశ వర్కర్లు

అభినందన

కరీంనగర్‌రూరల్: తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎస్.రాజేశ్‌ను దుర్శేడ్ సింగిల్‌విండో మాజీ చైర్మన్ రాజమల్లు కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరగా తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు.